GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 101 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 3 +https:www.prajarepublic.com + వెల - 1/-
శుక్రవారం 15 నవంబర్ 2024
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఎత్తేస్తాం: నారా లోకేశ్

**వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.**

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.



అమరావతి, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో ఉద్యోగ నియమకాలు సున్నా అని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని మండిపడ్డారు. ఉపాధ్యాయులపై వైకాపా హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామన్నారు. తెదేపా హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితిని పెంచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తామని నారా లోకేశ్ తెలిపారు.

# రాష్ట్రానికి శాపంగా వైకాపా తప్పులు, అప్పులు: చంద్రబాబు

**రాష్ట్రంలో గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.**



అమరావతి, అమరావతి, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రాన్ని నిలబెట్టాలనే ఉద్దేశంతోనే కూటమిగా ఏర్పడి పోటీ చేశామన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్తో గెలవడం ఒక చరిత్ర అని చెప్పారు. బడ్జెట్పై శాసనసభలో ఆయన మాట్లాడారు. మోదీ, పవన్, ప్రజలు నాపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని దానిని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు "రాష్ట్ర విభజన సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. 2014లో మనకు లోటు కరెంట్ ఉండేది. అనేక విధానాలు తీసుకొచ్చి మిగులు కరెంట్ పరిస్థితికి తెచ్చాం. రాష్ట్రంలో సరికొత్త ఆర్థిక వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. అమరావతి రైతులు ఎంతో నమ్మకంతో భూములు ఇచ్చారు. 2019లోనూ విజయం సాధించి ఉంటే.. 2021లోనే పోలవరం పూర్తయ్యేది. ఫలితాలు చూసేవాళ్లం. ఒక్క ఛాన్స్ అని వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మేం ఊహించిన దాని కంటే ఎక్కువ విధ్వంసం చేశారు. గత ప్రభుత్వం జీవోలను కూడా ఆన్లైన్లో ఉంచలేదు. కాగ్కు కూడా నివేదికలు ఇవ్వలేదు. విభజన నష్టం కంటే గత ఐదేళ్లలోనే ఎక్కువ నష్టం జరిగింది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు పారిపోయేందుకు సిద్ధంగా లేనని చెప్పాను. ఇప్పుడు భావి తరాలకు మేలు చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం.గత ఐదేళ్లలో వినూత్నమైన రీతిలో దోపిడీ చేశారు. వాళ్ల దోపిడీ కొనసాగించేందుకు వ్యవస్థలను కూడా నాశనం చేశారు. వైకాపా చేసిన తప్పులు, అప్పులు రాష్ట్రానికి శాపంగా మారాయి. స్కామ్ల కోసమే స్కీమ్లు అమలు చేశారు. అమరావతి గొప్ప నగరంగా తయారుకాకుండా ఐదేళ్లు అడ్డుకున్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని దెబ్బతీశారు. నదుల అనుసంధానం పూర్తయితే రాష్ట్రంలో కరవు అనేదే ఉండదు. మద్యంపైనా ఇంత అవినీతా? పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోతే రెండేళ్లపాటు పట్టించుకోలేదు. వైకాపా ప్రభుత్వ విధానాలతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కోల్పోయాం. తప్పుడు విధానాలతో విద్యుత్ కొన్నారు. ఆ సంస్థలను నష్టాల్లోకి నెట్టారు. గ్రామాల్లో ఉచితంగా లభించే ఇసుకపై వ్యాపారం చేసుకున్నారు. మద్యంపైనా ఇంతలా అవినీతి చేస్తారని మేం ఊహించలేదు. మద్యంపై రూ.25 వేల కోట్లు అప్పు తెచ్చారు. చెత్తపైనా పన్ను వేసి ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారు. ఐదేళ్లపాటు హింసా రాజకీయాలు, కక్షపూరిత కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యర్థిని దెబ్బతీసేందుకు అనేక పనులు చేశారు. గత ప్రభుత్వం ఆర్థిక ఉగ్రవాదాన్ని సృష్టించింది. ప్రజలు విశ్వసించి ఓటేస్తే.. దుర్మార్గంగా ప్రవర్తించారు. గత ప్రభుత్వం సంపద సృష్టించే ఒక్క పని కూడా చేయలేదు. పెట్టుబడులు పెట్టేందుకు వస్తే తరిమేశారు. రూ.431 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించారు. రుషికొండ ప్యాలెస్ను చూస్తే నాకే కళ్లు తిరుగుతున్నాయి. ప్రజాధనంతో ఇంత పెద్ద ప్యాలెస్ కడతారా? పర్యావరణాన్ని విధ్వంసం చేసి రుషికొండ ప్యాలెస్ కట్టారు. రూ.700 కోట్లతో సర్వే రాళ్లపై బొమ్మలు వేశారు. సాక్షికి రూ.400 కోట్ల ప్రకటనలు ఇచ్చారు. రూ.500 కోట్లు ఖర్చు చేసి ఉంటే రోడ్లు బాగయ్యేవి. ఇప్పటి వరకు రూ.9,74,556 కోట్ల అప్పు తేలింది. గత ప్రభుత్వం జారీ చేసిన చీకటి జీవోలను ఆన్లైన్లో పెట్టాం. ఇసుకను మేం ఉచితంగా ఇస్తే.. గత ప్రభుత్వం టన్ను రూ.475కి విక్రయించింది. కన్నతల్లి శీలాన్ని శంకించేలా పోస్టులు పెట్టించారు. ఆడబిడ్డలను కించపరిచేలా పోస్టులు పెడితే ఉపేక్షించం. అవినీతి, అక్రమాలు చేసేందుకు కొందరు రాజకీయాల్లోకి వచ్చారు. మహిళలను కించపరిచేలా కూటమి నేతలెవరూ పోస్టులు పెట్టరు.. పెట్టించబోరు. ఒక వేళ అదే జరిగితే సొంతవాళ్లని కూడా చూడకుండా కఠినంగా వ్యవహరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో ప్రైవేటు పెట్టుబడులు రాలేదు. పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు వెళ్లాయి. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అధికారులు జైలుకెళ్లారు. గత ప్రభుత్వం ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరంతరం శ్రమిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రం వెంటిలేటర్పై ఉంది. ప్రజలు ఇచ్చిన గెలుపు వల్ల ఢిల్లీలో మన పరపతి పెరిగింది. నా దగ్గర డబ్బుల్లేవు.. నూతన ఆలోచనలు ఉన్నాయి. నూతన ఆలోచనలతో సంపద సృష్టిద్దాం. పేదలకు పంచుదాం. సంవత్సరానికి రూ.33 వేల కోట్ల పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. 64.50 లక్షల మందికి ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ఆడబిడ్డల భద్రతకు భరోసా ఇస్తాం. ప్రజా సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని చంద్రబాబు అన్నారు.

# ఆర్థిక ఉగ్రవాది ఏం చేశారో గత ఐదేళ్లలో చూశాం : మంత్రి పయ్యావుల

**ఆర్థిక ఉగ్రవాది ఏం చేశారో గత ఐదేళ్లలో చూశామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.**



అమరావతి, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): ఆర్థిక ఉగ్రవాది ఏం చేశారో గత ఐదేళ్లలో చూశామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బడ్జెట్పై ఆయన శాసనసభలో ప్రసంగించారు. "ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నాం. కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు వీలు లేకుండా చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను ఎలా పిలవాలో అర్థం కావట్లేదు. ఐదేళ్లలో ప్రతి శాఖలోనూ ఆర్థిక అరాచకమే జరిగింది. దేనికీ సరైన లెక్కలు, జమా ఖర్చులు లేవు. గత ప్రభుత్వం అంకెల గారడీతో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ సంస్థలను తప్పుదారి పట్టించింది. ఇప్పుడు కూడా అంకెల గారడీ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంట్రాక్టర్ల బిల్లులను పెండింగ్లో పెట్టారు. గత ప్రభుత్వ వైఖరితో అనేక మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారు. పిల్లలకు ఇచ్చే చిక్కీల బిల్లులు కూడా పెండింగ్లో పెట్టారు. ఫీజు రీయంబర్స్ చేయకపోవడంతో కళాశాలల విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. మేం వచ్చాక సర్టిఫికెట్లు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా పక్కన పెట్టింది. పోలవరం పనులు నిలిపివేసి డయాఫ్రమ్ వాల్ విధ్వంసానికి కారణమయ్యారు. రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదు. సూట్కేస్ కంపెనీలు.. బ్రీఫ్ కేస్ కంపెనీలు.. క్విడ్ ప్రో కో పదాలు పరిచయం చేశారు. గత పాలకులు చేసిన ఇసుక, మద్యం మాఫియా అందరికీ తెలుసు.చట్ట సభల అనుమతి లేకుండా రూ.634 కోట్లు ఖర్చు చేసినట్లు కాగ్ చెప్పింది. అనుమతి లేని ఖర్చులు ఎవరి కోసం చేశారు? ఎందుకు చేశారు? వైకాపా హయాంలో పారిశ్రామికవేత్తలు పక్క రాష్ట్రాలకు పారిపోయారు. చంద్రబాబు వచ్చాక మళ్లీ అనేక మంది వస్తున్నారు. అమరావతి విధ్వంసం.. విశాఖ భూ దోపిడీ మీ అరాచకం కాదా? సంక్షేమం.. అభివృద్ధి.. బ్యాలెన్స్ చేసుకుంటూ బడ్జెట్ ప్రవేశపెట్టాం. రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. అమెరికా పర్యటనలో ఆయన 90 మంది పారిశ్రామికవేత్తలను కలిశారు." అని పయ్యావుల కేశవ్ తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు 8 ప్రత్యేక రైళ్లు..

**శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు దక్షిణమధ్య రైల్వే శుభవార్త చెప్పింది.**



హైదరాబాద్, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది.శబరిమల క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లోని వేర్వేరు ప్రాంతాలను కలుపుతూ 8 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ నెల 22, 29 తేదీల్లో మౌలాలి(హైదరాబాద్) -కొల్లాం, ఈనెల 24, డిసెంబర్ 1వ తేదీల్లో కొల్లాం- మౌలాలి, నవంబర్ 18, 25 తేదీల్లో మచిలీపట్నం-కొల్లాం, నవంబర్ 20, 27 తేదీల్లో కొల్లాం- మచిలీపట్నం ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే పేర్కొంది. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది.

# పట్నం నరేందర్రెడ్డి పిటిషన్ను తిరస్కరించిన హైకోర్టు

**భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని ప్రత్యేక బ్యారక్ లో ఉంచాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాది హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు..**



హైదరాబాద్, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని ప్రత్యేక బ్యారక్లో ఉంచాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాది హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. నరేందర్ రెడ్డిని నేరస్థులతో కలిపి ఉంచారని.. అలా కాకుండా స్పెషల్ బ్యారక్లో పెట్టాలని కోరారు. పిటిషన్ ను పరిశీలించిన న్యాయస్థానం... తిరస్కరిస్తూ తీర్పు ఇచ్చింది. ప్రస్తుతం నరేందర్ రెడ్డి చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# కరవు నివారించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం: మంత్రి నిమ్మల

**నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో కరవు నివారించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని నిమ్మల రామానాయుడు అన్నారు.**



అమరావతి, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో కరవు నివారించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని నిమ్మల రామానాయుడు అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. వైకాపా పాలనలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు రెండు దశల్లో రూ.17,050 కోట్లకు పాలనా అనుమతులు ఇచ్చి రూ.5 పని కూడా చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులున్నా రూ.1600 కోట్లతో ఇప్పటికే టెండర్లు పూర్తిచేసి టైం షెడ్యూల్ కూడా ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి ప్రాధాన్యత పోలవరం, రెండో ప్రాధాన్యత ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు అని స్పష్టంచేశారు. వచ్చే నెలలో పనులు ప్రారంభించి 2025 జులై నాటికి గోదావరి వరద జలాలను ఉత్తరాంధ్రకు అందిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తి చేసి ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# తన పదవి ఐదేళ్లే అని రేవంత్రెడ్డి గుర్తు పెట్టుకోవాలి: కేటీఆర్

**కష్టపడి సాధించుకున్న తెలంగాణాలో సీఎం రేవంత్రెడ్డి రాబందులా మారారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.**



కంది, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): కష్టపడి సాధించుకున్న తెలంగాణలో సీఎం రేవంత్రెడ్డి రాబందులా మారారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. లగచర్ల ఘటన నిందితులతో సంగారెడ్డి సెంట్రల్ జైలులో ములాఖత్ అనంతం ఆయన మాట్లాడారు. గతంలో రేవంత్రెడ్డి ఫార్మా కంపెనీలను విమర్శించారని చెప్పారు. ఇప్పుడు మాత్రం వేల ఎకరాలు కావాలంటున్నారని పేర్కొన్నారు. కులగణనలో పాల్గొన్న వ్యక్తిని కూడా అక్రమంగా అరెస్టు చేశారని చెప్పారు. వేరే చోట ఐటీఐ చదువుకున్న విద్యార్థిని కూడా అరెస్టు చేశారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా లగచర్లలో ఆందోళనలో పాల్గొన్నారని పేర్కొన్నారు. కేవలం భారాస కార్యకర్తలనే అరెస్టు చేశారని ఆరోపించారు. చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ సర్కారు యత్నిస్తోందని మండిపడ్డారు. కావాలనే ఈ ఘటనకు రాజకీయ రంగు పులిమారన్నారు."సీఎం అన్న తిరుపతిరెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఫోన్లో ఆదేశాలిస్తున్నారు.. అధికారులు పాటిస్తున్నారు. తన పదవి ఐదేళ్లే అని రేవంత్రెడ్డి గుర్తు పెట్టుకోవాలి. కొడంగల్ను అల్లుడి ఫార్మా కంపెనీకి రాసివ్వాలన్నదే ఆయన యత్నం. ఇవాళ కొడంగల్ తిరగబడింది.. రేపు తెలంగాణ తిరగబడుతుంది. అధికారంలోకి వచ్చాక ఏం చేయాలో మాకు తెలుసు. కేసులెన్ని పెట్టినా భారాస కార్యకర్తలు భయపడొద్దు. ఎకరం రూ.60 లక్షల భూమిని రూ.10 లక్షలకు గుంజుకునే యత్నం జరుగుతోంది. పేదవాడి కన్నీళ్ల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది. రేవంత్రెడ్డి చేతనైతే మాతో కొట్లాడాలి.. అమాయకులతో కాదు" అని కేటీఆర్ చెప్పారు.

# కబ్జాదారుల గుండెల్లో దడ పుట్టించేలా శిక్షలు: మంత్రి అనగాని

**గత ప్రభుత్వంలో 13.59 లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు.**



అమరావతి, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): గత ప్రభుత్వంలో 13.59 లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసన మండలిలో ఆయన మాట్లాడారు. "గత ప్రభుత్వంలో 25వేల ఎకరాల భూమి అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా 7,837 ఎకరాల్లో అక్రమాలు జరిగాయి. భూ కబ్జాలు అరికట్టేందుకే ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తెస-్తున్నాం. భూకబ్జాలకు పాల్పడిన వారికి 10- 14 ఏళ్లు శిక్ష పడేలా కొత్త చట్టం ఉంటుంది. కబ్జాదారుల గుండెల్లో దడ పుట్టించేలా శిక్షలు ఉంటాయి. పేదల భూములు అన్యాక్రాంతం కాకూడదనే కొత్త చట్టం తీసుకొస్తున్నాం. మదనపల్లెలో 13 వేల ఎకరాల్లో పేర్లు మార్చారు. అక్కడి భూ అక్రమాల్లో ఎవరున్నా శిక్షిస్తాం" అని అనగాని

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## రాజకీయ కుట్రతోనే కులగణనపై అపోహలు: మంత్రి పొన్నం

కుల గణన సర్వే ఎవరికీ వ్యతిరేకం కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



హైదరాబాద్, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): కుల గణన సర్వే ఎవరికీ వ్యతిరేకం కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని దోభిఘాట్ గ్రౌండ్స్ను ఆయన పరిశీలించారు. ఇక్కడ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. దోభిఘాట్ గ్రౌండ్స్ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెప్పారు. కులగణన సర్వేలో బ్యాంకు ఖాతా వివరాలు అడగట్లేదని స్పష్టం చేశారు. కులం వివరాలుచెప్పడం ఇష్టం లేకుంటే 999 ఆప్షన్ ఉంటుందని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 30 శాతం కులగణన సర్వే పూర్తయిందని తెలిపారు. సర్వేలో ఎలాంటి అపోహలు వద్దన్నారు. రాజకీయ కుట్ర చేసేవారే వీటిని సృష్టిస్తున్నారని చెప్పారు. కులగణన సర్వే వల్ల కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టవచ్చని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## కేసీఆర్ బాటలోనే.. రేవంత్ రెడ్డి

### : కేంద్రమంత్రి కిషన్రెడ్డి

తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలుచేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్రెడ్డి విమర్శించారు.



హైదరాబాద్, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్రెడ్డి విమర్శించారు. సికింద్రాబాద్ టూరిజం ప్లాజాలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మాటలు ప్రజలకు.. మూటలు పార్టీకి అన్నట్లుగా.. కేసీఆర్ బాటలోనే రేవంత్రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్రెడ్డి మహారాష్ట్రలో ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అశోక్ నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూ-స్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంకా జాబ్ క్యాలెండర్ను ప్రకటించలేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని విమర్శించారు. శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్రెడ్డి తెలిపారు. బేగంపేట పర్యాటక భవన్లో లోక్ మంథన్పై కేంద్రమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లో ఈ ఏడాదిలో అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్మంథనన్ను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 21న స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, 22న లోక్మంథన్ను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రారంభిస్తారని కిషన్రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా 24న జరిగే ముగింపు కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్ర సింగ్ షేకావత్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు, విదేశీ అతిథులు హాజరుకానున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు.

## చట్ట సవరణ చేసైనా.. ఆ ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలి: సోమిరెడ్డి

ఏపీ అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల సభ్యత్వాలను అవసరమైతే చట్ట సవరణ చేసైనా రద్దు చేయాలని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి డిమాండ్ చేశారు.



అమరావతి, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల సభ్యత్వాలను అవసరమైతే చట్ట సవరణ చేసైనా రద్దు చేయాలని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి డిమాండ్ చేశారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు సభలో ప్రాతినిధ్యం ఉండాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. "ఓ విద్యార్థి కొన్ని రోజులు పాఠశాలకు వెళ్లకపోతే ఉపాధ్యాయులు మందలిస్తారు. కనీసం పరీక్షలకు కూడా రాకపోతే డిబార్ చేస్తారు. అసెంబ్లీకి మేం రాం అని సభ్యులు చెప్పిన తర్వాత వారిపై ఏదో ఒక చర్య తీసుకోవాలి" అని కోరారు.

## మోదీ ఎయిర్ క్రాఫ్ట్ సాంకేతిక సమస్య

ప్రధాని మోదీ ప్రయాణించాల్సిన ఎయిర్ క్రాఫ్ట్లో సాంకేతిక సమస్య ఏర్పడింది. ఝార్ఖండ్లో ఈ ఘటన చోటుచేసుకుంది.



రాంచీ, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయాణించాల్సిన ఎయిర్క్రాఫ్ట్లో సాంకేతిక సమస్య ఎదురైంది. ఝార్ఖండ్లో ఎన్నికల ప్రచారం ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో దిల్లీకి ప్రధాని తిరుగు ప్రయాణం ఆలస్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఈ ఉదయం ప్రధాని మోదీ ఝార్ఖండ్లో పర్యటించారు. రెండు ప్రాంతాల్లో ర్యాలీల్లో పాల్గొన్నారు. దాన్ని ముగించుకుని దిల్లీ తిరిగి వెళ్లేందుకు దేవఘ్ ఎయిర్పోర్టుకు చేరుకున్నారు. అయితే ప్రధాని ప్రయాణించాల్సిన ఎయిర్ క్రాఫ్ట్ సాంకేతిక లోపం తలెత్తడంతో టేకాఫ్ అవ్వలేదు. ప్రస్తుతం సాంకేతిక బృందం సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు, ఇదే రోజున ఝార్ఖండ్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెలికాప్టర్ కూడా గంటకు పైగా నిలిచిపోయింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి అనుమతి రాకపోవడంతో గోడ్డలో ఆగిపోయింది. దీంతో రాహుల్ గాంధీ షెడ్యూల్కు ఆటంకం ఏర్పడింది. అయితే, దీనికి భాజపానే కారణమని కాంగ్రెస్ ఆరోపించింది. ఝార్ఖండ్లో ఈ నెల 13న తొలి విడత పోలింగ్ జరగ్గా.. నవంబరు 20న మహారాష్ట్రతో పాటు రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఫలితాలను వెల్లడించనున్నారు.

## మద్యం అక్రమాలపై సీఐడీ విచారణ: కొల్లు రవీంద్ర

కూటమి ప్రభుత్వం మద్యం దుకాణాలను పెంచలేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.



అమరావతి, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): కూటమి ప్రభుత్వం మద్యం దుకాణాలను పెంచలేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రాష్ట్రంలో కొత్త మద్యం విధానంపై మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. గతంలో కల్తీ మద్యం తాగి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. "మేం వచ్చాక పారదర్శకంగా మద్యం దుకాణాలు కేటాయించాం. మేం తీసుకున్న చర్యలతో ప్రభుత్వానికి రూ.1,800 కోట్లు వచ్చింది. గత ప్రభుత్వంలో రూ.1,800 కోట్ల అవినీతి జరిగింది. నాణ్యమైన మద్యాన్ని మాత్రమే అందుబాటులోకి తెచ్చాం. కొత్త మద్యం విధానం అనుసరించి మద్యం ధర తగ్గించాం. గత ప్రభుత్వ మద్యం అక్రమాలపై సీఐడీ విచారణ జరుపుతాం. అక్రమార్కుల అందరిపైనా చర్యలు తీసుకుంటాం" అని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు : తెలంగాణ మంత్రులు

భారాస నేతలు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ మంత్రులు మండిపడ్డారు.



హైదరాబాద్, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): భారాస నేతలు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ మంత్రులు మండిపడ్డారు. గత భారాస ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు మాట్లాడారు. ఆర్థిక కష్టాలున్నా.. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. "రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం సన్నధాన్యానికి బోనస్ ఇస్తాం. రైతుల కష్టాలపై భారాస నేతలు మొసలికన్నీరు కారుస్తున్నారు. సన్న ధాన్యం సేకరించిన వారంలోపు బోనస్ చెల్లిస్తాం. రైతులకు మేలు చేసేందుకు ఏదైనా సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్నీ అడ్డుకోవాలని చూస్తున్నారు. 66.77 లక్షల ఎకరాల్లో 146 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యింది. రైతులపై భాజపాకి ప్రేమ ఉంటే తేమశాతం నిబంధనలు మార్చాలి" అని పేర్కొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న శైవ క్షేత్రాలు

కార్తిక పౌర్ణమి సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు.



హైదరాబాద్. నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): కార్తిక పౌర్ణమి సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. సముద్ర, నదీతీరాల్లో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. అమరావతిలో కృష్ణమ్మ చెంత మహిళలు తెప్పలు వదిలారు. సూర్యలంక, చీరాల, చినగంజాం, పెదగంజాం సముద్ర తీరాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు స్నానమాచరించారు. దక్షిణ కాశీగా పేరొందిన శ్రీశైలంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్రాక్షారామం, కోటప్పకొండ, శ్రీకాళహస్తి, మహానంది తదితర పుణ్యక్షేత్రాల్లో భక్తుల రద్దీ నెలకొంది.

## అసభ్యకర, అనుచిత పోస్టులపై చట్టం తెచ్చి కఠిన శిక్షలు వేయాలి: యనమల

సామాజిక మాధ్యమాల్లో అసభ్యతను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని తెదేపా ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు



అమరావతి, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): సామాజిక మాధ్యమాల్లో అసభ్యతను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని తెదేపా ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. అసభ్యకర, అనుచిత పోస్టులపై చట్టం తెచ్చి కఠిన శిక్షలు వేయాలన్నారు. లేదంటే కొందరు దొంగలు వ్యక్తిత్వ హననం చేస్తారని చెప్పారు. సోషల్ మీడియా ప్రభావంతో ఫోర్త్ ఎస్టేట్ (మీడియా) కూడా వెనకబడుతోందని పేర్కొన్నారు. దీనిపై పూర్తి నియంత్రణ లేకపోతే సమాజానికే పెను ప్రమాదంగా పరిణమిస్తుందని తెలిపారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వ్యక్తులను గుర్తించలేకపోతే అది సంఘవిద్రోహ శక్తులకు ప్రమాదకరమైన సాధనంగా మారుతుందన్నారు. ఇది ఇప్పటికే ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యానికిఆజ్యంపోసినట్లవుతుందనియనమల రామకృష్ణుడుఅభిప్రాయపడ్డారు.

## ఫిలిప్పీన్స్లో సంగారెడ్డి వైద్యవిద్యార్థిని అనుమానాస్పద మృతి

సంగారెడ్డి జిల్లాకు చెందిన వైద్య విద్యార్థిని స్నిగ్ధ ఫిలిప్పీన్స్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.



పటాన్ చెరువు , నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): సంగారెడ్డి జిల్లాకు చెందిన వైద్య విద్యార్థిని స్నిగ్ధ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన స్నిగ్ధ.. ఫిలిప్పీన్స్లో వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా అర్ధరాత్రి సమయంలో స్నేహితులు శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్లేసరికి.. ఆమె గదిలో శవమై కనిపించారు. సమాచారం అందుకున్న పటాన్చెరులోని ఆమె కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. ఆమె తండ్రి అమృత్రావు విద్యుత్శాఖలో డీఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. మృతదేహాన్ని స్వదేశం రప్పించేందుకు ఫిలిప్పీన్స్ దేశ అధికారులతో సంప్రదింపులు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కడప ఎస్పీని కలిసిన వైఎస్ వివేకా కుమార్తె సునీత

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత.. కడప ఎస్పీ విద్యాసాగర్ను కలిశారు. వివేకా హత్య గురించి ఎస్పీకి వివరించారు.



కడప, నవంబర్, 15 (రిపబ్లిక్ న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత.. కడప ఎస్పీ విద్యాసాగర్ను కలిశారు. వివేకా హత్య కేసు గురించి ఎస్పీకి వివరించారు. సోషల్ మీడియాలో వర్రా రవీందర్ రెడ్డి చేసిన అసభ్యకర పోస్టుల వ్యవహారంపైనా ఆమె ఎస్పీతో చర్చించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్



# బాలయ్య కొత్త సినిమా

## 'డాకు మహారాజ్' టీజర్ వచ్చేసింది

**నటుడు బాలకృష్ణ, దర్శకుడు బాబీ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. తాజాగా చిత్రబృందం ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేశారు.**



నటుడు బాలకృష్ణ దర్శకుడు బాబీ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. సితార ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఇది ప్రచారంలో ఉంది. తాజాగా ఈ సినిమా టైటిల్ను చిత్రబృందం ప్రకటించింది. 'డాకు మహారాజ్' అనే పేరు ఖరారు చేసింది. దీనికి సంబంధించిన టీజర్ విడుదల చేసింది. "ఈ కథ వెలుగుని పంచే దేవుళ్లది కాదు. చీకటిని శాసించే రాక్షసులది కాదు. ఆ రాక్షసులను ఆడించే రావణుడిదీ కాదు. ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసిన ఒక రాజుది. గండ్ర గొడ్డలి పట్టిన యమధర్మరాజుది. మరణాన్నే వణికించిన మహారాజుది" అనే సంభాషణలతో టీజర్ మొదలైంది. "గుర్తుపట్టావా.. డాకు మహారాజ్" అంటూ బాలయ్య చెప్పే డైలాగ్స్, విజువల్స్ ఈలలు వేయించేలా ఉన్నాయి. 'భగవంత్ కేసరి' తర్వాత బాలకృష్ణ నటిస్తోన్న చిత్రమిది. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్గా ఈ చిత్రం రానున్నట్లు సమాచారం. ఇందులో ఆయన క్లాసీ లుక్లో కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది. అలాగే దీనిలో పొలిటికల్ బ్యాక్ డ్రాప్ నేపథ్యంలో ఫ్లాష్బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. దీంతో అంచనాలు పెరిగాయి. భిన్న కాలాల్ని ప్రతిబింబించే కథతో రూపొందుతుండడం... ఆ కథ సాగే కాలానికి తగ్గట్టుగానే బాలకృష్ణ మూడు కోణాల్లో కనిపిస్తారని తెలుస్తోంది. ఆయన సరసన ముగ్గురు కథానాయికలు నటిస్తున్నట్టు సమాచారం. బాలీవుడ్కు చెందిన ఊర్వశీ రౌతేలా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఒక అగ్ర నటుడు ఇందులో నటిస్తున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చాయి.

రిపబ్లిక్ సినిమా CINEMA

# శ్రద్ధా శ్రీనాథ్ నో చెప్పడంతో బాధపడ్డా: విశ్వక్ సేన్

**విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మెకానిక్ రాకీ ఈ సినిమా ప్రమోషన్స్లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.**



విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మెకానిక్ రాకీస .రవితేజ ముళ్లపూడి దర్శకుడు. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా ఇటీవల ఓ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో విశ్వక్ సేన్ పాల్గొన్నారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. రవితేజ చెప్పిన కథ తనకెంతో నచ్చిందని.. అందుకే వెంటనే ఓకే చెప్పేశానని అన్నారు. ఇందులో తన పాత్ర యూత్కు బాగా చేరువవుతుందని తెలిపారు. అనంతరం ఆయన శ్రద్ధా శ్రీనాథ్ గురించి మాట్లాడారు. గతంలో ఆమె తన ఆఫర్ను తిరస్కరించిందని తెలిపారు."బిట్స్ పిలానీ కాలేజీతో నాకెంతో మంచి అనుబంధం ఉంది. ఇక్కడ జరిగిన ఓ పోటీలో నేను పాల్గొని అవార్డు అందుకున్నాను. ఆ తర్వాత దర్శకత్వంపై మనసు మళ్లింది. 'ఫలక్నుమా దాస్' తెరకెక్కించా. మంచి విజయాన్ని అందుకున్నా. 'మెకానిక్ రాకీ'లో నా రోల్ ప్రతిఒక్కరికీ తప్పకుండా నచ్చుతుంది. లోకల్ బాయ్ కనిపిస్తా. ఇందులో హీరోయిన్గా నటించిన శ్రద్ధా శ్రీనాథ్ గురించి ఓ విషయాన్ని చెప్పాలి. 'ఫలక్నుమా దాస్' కోసం మొదట ఆమెనే తీసుకోవాలని అనుకున్నా. ఆమెకు కథ చెప్పడం కోసం బెంగళూరు వెళ్లా. కలిసి కథ కూడా చెప్పా. కాకపోతే ఆమె నో చెప్పింది. చేతులో డబ్బుల్లేనప్పటికీ ఖర్చు పెట్టుకొని బెంగళూరుకు వెళ్లి.. అనుకున్న పని జరగకపోవడంతో కాస్త బాధపడ్డా. ఇప్పుడు ఆమె నా సినిమాలో యాక్ట్ చేస్తుంటే ఆనందంగా ఉంది" అని విశ్వక్సేన్ తెలిపారు.యాక్షన్ కామెడీ ఫిల్మ్ గా ఇది తెరకెక్కింది. రామ్ తాళ్లూరి నిర్మించారు. సునీల్, నరేశ్ వి.కె తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా నవంబరు 22న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో విశ్వక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రేక్షకులు తప్పకుండా ఈ చిత్రాన్ని రెండోసారి కూడా చూస్తారని అన్నారు. "ఇటీవలే మా సినిమా ఫైనల్ కాపీ చూశా. చాలా నమ్మకంగా ఉన్నాం. ఇది ప్రేక్షకుల్ని సీటు అంచున కూర్చోబెట్టే సినిమా. రెండోసారి కూడా చూసే స్థాయిలో ఉంటుంది. ద్వితీయార్ధంలో థియేటర్స్ అన్నీ ఆడిటోరియంలా మారిపోతాయి. 21వ తేదీన పెయిడ్ ప్రీమియర్స్ వేయాలనుకుంటున్నాం" అని తెలిపారు.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1630 :** జర్మన్ అంతరిక్ష పరిశోధకుడు జోహాన్స్ కెప్లర్ మరణం (జ.1571).
- **1738 :** యురేనస్ గ్రహాన్ని కనుగొన్న ఖగోళ శాస్త్రవేత్త విలియం హెర్షెల్ జననం (మ.1822).
- **1898 :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు కల్లూరి చంద్రమౌళి జననం (మ.1992).
- **1902 :** భారతీయ నాస్తికవాద నేత గోరా జననం (మ.1975).
- **1935 :** తెలుగు నవలా రచయిత్రి తెన్నేటి హేమలత జననం (మ.1997).
- **1949 :** గాంధీని హత్య చేసిన వారిలో ప్రధాన పాత్రధారుడు నాథూరామ్ గాడ్సే మరణం (జ.1910).
- **1982 :** భారత స్వాతంత్ర్యసమరయోధుడు, గాంధేయవాది వినోబా భావే మరణం (జ.1895).
- **1986 :** భారతదేశ ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా జననం. (చిత్రం లో).
- **2000 :** బీహారు రాష్ట్రం నుండి జార్ఖండ్ప్రత్యేక రాష్ట్రంగా యేర్పడింది


జోహాన్స్ కెప్లం


విలియం హెర్షెల్


కల్లూరి చంద్రమౌళి


గోరా


తెన్నేటి హేమలత


యవాది వినోబా


జమ్నాలాల్ బజాజ్


జార్కండ్

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

# భారత్ ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్ .. కేఎల్ రాహుల్ కు గాయం!



ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టు ఇంట్రాస్క్వాడ్తో వార్మప్ మ్యాచ్ బరిలోకి దిగింది. భారత్ ఎ టీమ్తో బ్యాటర్లు, బౌలర్లుగా విడిపోయి మ్యాచ్ ఆడుతోంది. పిచ్ పేసర్లకు అనుకూలంగా ఉండటంతో భారత బ్యాటర్లు ఇబ్బందిపడుతున్నట్లు తెలుస్తోంది. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కేఎల్ రాహుల్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. కుడి మోచేతికి బంతి తాకడంతో ఇబ్బందిపడ్డాడు. వెంటనే ఫిజియోథెరపిస్ట్ వచ్చి ప్రాథమిక చికిత్స చేశారు. అయినా, నొప్పిగా ఉండటంతో మైదానాన్ని వీడాడు. దీంతో పెర్త్ టెస్టులో అతడు ఆడటంపై అభిమానుల్లో అనుమానాలు రేగాయి. దీని పై బీసీసీఐ నుంచి ఎలాంట అధికారిక ప్రకటన వెలువడలేదు.ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్లో భారత సీనియర్ బ్యాటర్లు ఇబ్బందిపడుతున్నారు. కేఎల్ రాహుల్ గాయం కారణంగా మైదానం వీడగా.. విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ త్వరగా ఔటయ్యారు. యశస్వి 15 పరుగులు, పంత్ 19 పరుగులు చేసి పెవిలియన్ కు చేరారు. విరాట్ (15) ఔటైన వెంటనే నెట్స్లోకి వెళ్లి.. సాధన మొదలుపెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. భారత యువ పేసర్లు ముకేశ్ కుమార్, నితీశ్ రెడ్డి, సైని కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తున్నారు.

## ఇంటి చిట్కాలు

# తక్కువ నూనెతో వంట చేస్తే రుచిగా అనిపించట్లేదా.. ఇలా వండితే రుచితో పాటు ఆరోగ్యం

**మనం తినే ఆహారం రుచిగా ఉంటేనే తృప్తిగా అనిపిస్తుంది. రుచిని పెంచేందుకు మనం అనేక ప్రయత్నాలు చేస్తుంటాం. అయితే, నిజానికీ నూనె ఎక్కువగా వేసిన వంటలు కాస్తా రుచిగానే ఉంటాయి. కానీ, నూనెని ఎంత మితంగా వాడితే అంత బాగుంటుంది. అందుకోసం నూనె తక్కువగా వేసినా కూరలు, వంటలు రుచిగా ఉండాలంటే ఏం చేయాలో కొన్ని కిటుకులు తెలిసి ఉండాలి.ఇలా నూనె తక్కువగా వేసినా వంట రుచిగా అనిపించాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మరి అవేంటో తెలుసుకోండి. వీటి ద్వారా మీరు రుచిగా తింటూనే ఆరోగ్యాన్ని కాపాడుకోండి**





### ఉడికించడం..



కూరల్ని ఎక్కువసేపు ఉడికిస్తే రుచిగా అనిపిసా-్తయి. అందుకోసం నూనె కాకుండా కొద్దిగా నీరు వేయండి. లేదంటే కూరగాయల్ని ఉడికించిన నీరు కూడా వాడొచ్చు. దీంతో కూరలు చక్కగా ఉడుకుతాయి. అదనపు పోషకాలు కూడా అందుతాయి. కాబట్టి, వాటిని చక్కగా ఉడికించండి.

### సిమ్‌లో పెట్టడం..



మంట ఎక్కువగా పెట్టి వండితే కూరలు మాడిపోతాయి. రుచిగా అనిపించవు. కాబట్టి, అలా కాకుండా సిమ్లో పెట్టి కూరల్ని ఉడికించండి. ఇలా చేస్తే కూరలు చక్కగా అడుగంటకుండా ఉడుకుతాయి. రుచిగా ఉంటాయి. స్టీమ్ చేసి వండడం మరీ మంచిది. దీనికి ఎక్కువగా నూనె పట్టదు. పైగా కూరగాయ ముక్కలు కూడా చక్కగా ఉడుకుతాయి.

### నాన్‌స్టిక్ కుక్ వేర్..




నాన్ స్టిక్ కుక్వేర్ వాడడం కూడా మంచి ఆప్షన్. వీటిలో మనం కొద్దిగా నూనె వేసి చక్కగా వండుకోవచ్చు. దీంతో కూరలు కూడా చక్కగా ఉడుకుతాయి. అయితే, వీటిలో కూడా మంచి బ్రాండెడ్ వస్తువులు తీసుకుని వాడడం మంచిది.

### గ్రిల్, డ్రై రోస్ట్..



గ్రిల్, రోస్ట్, డ్రై రోస్ట్ చేయడం వల్ల కూడా కూరల్ని వండుకోవచ్చు. దీని వల్ల పోషకాలు కూడా పోవు. ఆ నేచురల్ ఫ్లేవర్స్ అలానే ఉండిపోతాయి. నూనె అసలే పట్టదు. కేవలం కూరలు వండడానికే కాదు..మిగతా స్నాక్స్ కూడా డ్రై రోస్ట్ చేసుకుని హ్యాపీగా తినొచ్చు.

### వీటితో పాటు..



ఈ టిప్స్‌తో పాటు నూనె లేకుండా వండే పచ్చళ్ళు, కూరలు కూడా ఉంటాయి. వాటిని ట్రై చేయొచ్చు. దీంతో నోటికి రుచిగా, హెల్దీగా తినొచ్చు. అదే విధంగా, నూనెల్ని రీయూజ్ చేయడాన్ని తగ్గించాలి. దీని వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఓ సారి వాడిన నూనెని మరోసారి వాడకపోతేనే మంచిదని గుర్తుపెట్టుకోండి.